## క్లుప్తంగా

### 321 మందికి వైద్య పరీక్షలు

**గిద్దలూరు రూరల్:** పట్టణంలోని బ్రహ్మానంద రెడ్డి వైద్యశాల ఆధ్వర్యంలో మండలంలోని బురుజుపల్లెలో సోమవారం నిర్వహించిన వైద్యశిబిరంలో 321 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మానందరెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసింది.

### డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్


పిల్లి ప్రదీప్

**యర్రగొండపాలెం:** స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల ఉపాన్యాసకుడిగా, వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న పిల్లి ప్రదీప్‌కు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సోమవారం డాక్టరేట్ ప్రదానం చేశారు. అమితావ్ ఘోష్ నవలలో ఎంపిక చేసిన సామాజిక సమస్యలపై చేసిన పరిశోధనలకు ఆయనకు డాక్టరేట్ లభించింది. గతంలో ప్రదీప్‌ను జ్యోతిరావు పూలే సేవారత్న, అంతర్జాతీయ టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డులు వరించాయి.

### రక్తదానానికి సహకరించండి

**దర్శి:** రక్తదానం చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ దర్శి చైర్మన్ డొంగరి రమేష్ కోరారు. స్థానిక ఆ కార్యాలయంలో సోమవారం నూతన కమిటీ ఎన్నిక అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ రమేష్ మాట్లాడారు. నూతన కమిటీలో అందరూ సహృదయం, సేవా భావం గల వారేనని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో రక్తం కోసం ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్త దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

### ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా కిరణ్


కిరణ్‌కుమార్ (ఫైల్)

**కంభం:** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు కొమ్మునూరి కిరణ్‌కుమార్ ఎంపికయ్యారు. సోమవారం విశాఖపట్నంలోని అంబేడ్కర్ భవనంలో నిర్వహించిన రాష్ట్ర నూతన కార్యవర్గ కమిటీలో తనను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకుడు సామల సంహాచలానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించినట్లు పేర్కొన్నారు.

### ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసంపై కేసు నమోదు

**తాళ్లూరు (ముండ్లమూరు):** మండలంలోని తురకపాలెం పొలాల్లో 16 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో విద్యుత్ శాఖ ఏఈ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వైపీ రమణయ్య తెలిపారు. తురకపాలెం గ్రామానికి చెందిన చంద్రగిరి వెంకటరెడ్డి, పంది కోటిరెడ్డి పొలాల్లో గల 16 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని ఏడు వేల విలువ గల రాగి తీగ అపహరించుకుపోయారు. సంబంధిత రైతులు ఏఈ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### నేడు రైతు భరోసా కార్యక్రమం

**యర్రగొండపాలెం:** రైతు భరోసా–పీఎం కిసాన్ ఐదో సంవత్సరం రెండో విడత కార్యక్రమాన్ని మంగళవారం యర్రగొండపాలెంలో నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి కేవీ శేషారెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, కలెక్టర్ దినేష్‌కుమార్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.


పెద్దారవీడులో కేక్ కట్ చేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్


పెద్దదోర్నాలలో దివంగత వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు


యర్రగొండపాలెంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

# పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు

● మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**పెద్దారవీడు:** రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్ర 6 ఏళ్లు పూర్తైన సందర్భంగా సోమవారం మండలంలోని దేవరాజుగట్టులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి అధ్యక్షతన దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. మంత్రి మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా వలంటీర్లు ఇంటి వద్దే సంక్షేమ పథకాలు అందిస్తుండటంతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. విద్య, వైద్యం, సంక్షేమ ఫలాలు పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకే అందిస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతోందన్నారు. పార్టీ శ్రేణులు జగనన్నకు సైనికుల్లాగా పని చేసి 2024లో మళ్లీ సీఎంగా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చంద్రబాబు హయంలో జరిగిన అవినీతిని ప్రజలకు తెలియజేస్తూ ప్రస్తుతం జగనన్న పాలనలో జరుగుతున్న సంక్షేమ పథకాలను తెలియజేయాలన్నారు. పేదరిక నిర్మూలనకు అహర్నిశలూ కృషి చేస్తూ సంక్షేమ పథకాలతో ఆర్థిక సమానత్వాన్ని తీసుకొచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెద్దదోర్నాల:** జనహృదయ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేపట్టి ఆరేళ్లు నిండిన సందర్భంగా మండల వ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని తాకాయి. సంబరాల్లో భాగంగా గ్రామ గ్రామాన అభిమానులు గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాల వద్ద సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని నటరాజ్ సెంటర్‌లో మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల ఖాసింపీరా, ఎంపీటీసీ సభ్యుడు రాజాకృష్ణ, మండల నాయకులు గుమ్మా యల్లేష్, లాలూనాయక్, శీతారామయ్య, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, జబ్బార్, రావిక్రింది సుబ్బారావు, జంకె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

**జగనన్న సంకల్పయాత్రకు ఆరేళ్లు**

**యర్రగొండపాలెం:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు చేసిన ప్రజా సంకల్పయాత్రకు 6 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేశారు. ముందుగా ర్యాలీగా వెళ్లి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కరరెడ్డి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, సొసైటీ అధ్యక్షుడు ఎం.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

**జగనన్న పాలన జనరంజకం**

**గిద్దలూరు రూరల్:** జగనన్న పాలన జనరంజకంగా కొనసాగుతోందని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. జగనన్న ప్రజా సంకల్పయాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన జగనన్నను ప్రజలు తప్పకుండా తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలూ శ్రమించే ఏకైక నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, నరవ సర్పంచి బండి శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు ముద్దర్ల శ్రీనివాసులు, పులి రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, షేక్ మస్తాన్‌వలి, దమ్మాల జనార్దన్, బీసీ నాయకులు కంచర్ల కోటయ్యగౌడ్ పాల్గొన్నారు.


గిద్దలూరు: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

# రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది

**దొనకొండ:** గ్రామాల్లో రైతులు సుభిక్షంగా జీవిస్తుంటే రాజ్యం బాగుంటుందని ఎంపీపీ బొరిగొర్ల ఉషా మురళి తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించగా, ఎంపీపీ ఉషామురళి అధ్యక్షత వహించి మాట్లాడారు. నాడు రాష్ట్రం ఎలా ఉండేది, నేడు రాష్ట్రంలో ప్రజలు ఎలా జీవిస్తున్నారు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఎలా ఉన్నాయనే విషయాలను వివరించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ అందించారని తెలిపారు. అలాంటి సీఎంని మనం మర్చిపోకుండా మళ్లీ సీఎంను చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బందిని ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు, శాలువలు, బొకేలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఓ మార్టిన్, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, తహసీల్దార్ ఎం.సువర్ణ, ఈఓఆర్‌డీ ప్రసాద్, ఎంఈఓ సాంబశివరావు, వైద్యాధికారులు ఎం.సునీత, పి.సునీత, మండల కన్వీనర్ కందుల నారపురెడ్డి, జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్, సచివాలయ మండల కన్వీనర్ గుంటు పోలయ్య, జిల్లా అధికార ప్రతినిధి గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షురాలు మిండాల మంగమ్మ, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


వైద్యాధికారులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

# రైతులకు పప్పు శనగల పంపిణీ


దర్శిలో విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏఓ బాలకృష్ణనాయక్


రైతులకు శనగలు పంపిణీ చేస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్, ఏఓ

**కురిచేడు:** మండలంలోని పొట్లపాడు రైతు భరోసా కేంద్రంలో సోమవారం ఏఎంసీ వైస్ చైర్మన్ కే గంగయ్య, మండల వ్యవసాయాధికారి మధుబాబు చేతుల మీదుగా పప్పుశనగలు పంపిణీ చేశారు. 70 మంది రైతులు సుమారు 85.60 క్వింటాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు చెప్పారు. శనగలు తీసుకున్న రైతులు కిలో విత్తనాలకు 8 గ్రాముల ట్రికోడెర్మావిరిడి, రైజోబియం కల్చర్‌తో విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు.

**దర్శిలో...**

**దర్శి:** మండలంలోని శామంతపూడి ఆర్బీకేలో సోమవారం సబ్సిడీపై రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేశారు. 293.6 క్వింటాల శనగ విత్తనాలను సబ్సిడీపై క్వింటా రూ.4,860 చొప్పున రైతులకు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి బాలకృష్ణనాయక్, వ్యవసాయ సహాయకులు డీ అరుణ, రైతులు పాల్గొన్నారు.

# 212 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

**ముండ్లమూరు:** మండలంలోని పసుపుగల్లు వద్దగల లక్ష్మీగణపతి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ చేసిన 212 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ కె.అశోక్‌కుమార్ తెలిపారు. దర్శి – అద్దంకి ప్రధాన రహదారిలో పసుపుగల్లు వద్ద ఉన్న రైస్ మిల్లులో అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు సమాచారం అందడంతో ఆదివారం అర్ధరాత్రి దాడి చేశామన్నారు. దాడిలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసి సోమవారం పసుపుగల్లు వీఆర్వో సుశీలకు అప్పగించామన్నారు. మిల్లు నిర్వాహకులు రాంబాబుపై 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసును ఆర్డీఓ కోర్టుకు పంపినట్లు తెలిపారు. దాడుల్లో సింగరాయకొండ, పొదిలి, యర్రగొండపాలెం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు కృష్ణమోహన్, డేవిడ్‌రాజు, ముస్తాక్, వీఆర్‌ఏ యేసు పాల్గొన్నారు.


రైస్ మిల్లులో స్వాధీనం చేసుకున్న బియ్యం బస్తాల వద్ద అధికారులు

## దీపావళి మందుల అమ్మకందారులు అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న డీఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి

**దర్శి:** దీపావళి మందులు అమ్ముకునేందుకు తాత్కాలిక లైసెన్స్‌లు తీసుకున్న వారు అమ్మకాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దీపావళి మందుల అమ్మకందారులతో సోమవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. షాపులు దూరందూరంగా పెట్టుకుని అగ్ని ప్రమాదాలు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దుకాణాల పక్కన నీటి నిల్వలు ఉంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సంగీత విభావరి

**ఒంగోలు మెట్రో:** స్థానిక కేశవస్వామిపేటలోని సీవీఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ప్రాంగణంలో గల కళావేదికపై ప్రతి నెలా నిర్వహించే సంగీత సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఏర్పాటు చేసిన సంగీత విభావరి అలరించింది. ఆలిండియా కళారంగం, ప్రకాశం జిల్లా పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి సంగీత సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ పాల్గొని మాట్లాడారు. కళాపోషకులు మద్దుల నరసింహారావు, వెంకట సుబ్బమ్మ దంపతులను సత్కరించారు. సాయంత్రం ఐదు గంటలకు సరస్వతీపూజ, దీప ప్రజ్వలనతో ప్రారంభమైన సంగీత విభావరి నిర్విరామంగా ఐదు గంటల పాటు సాగింది. పలువురు గాయనీ గాయకులు పాటలు పాడి శ్రోతలను మైమరపించారు. సేవా కార్యక్రమంలో భాగంగా నిరుపేద గాయని పద్మకు సయ్యద్ ఇస్మాయిల్ ఆర్థికసాయం అందించారు.

## గుడి నిర్మాణానికి మారం విరాళం


విరాళం అందిస్తున్న మారం వెంకారెడ్డి

**చీమకుర్తి:** వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి సోమవారం గుడి నిర్మాణానికి రూ.50,116 విరాళం అంజదేశారు. చీమకుర్తిలోని తన నివాసంలో నిర్మాణ కమిటీ సభ్యులకు ఆ మొత్తాన్ని అందించారు. చినగంజాం మండలం మన్నంవారిపాలెం గ్రామానికి చెందిన పోలేరమ్మ తల్లి కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణానికి విరాళం అడగడంతో వెంకారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వెంకారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

**ముండ్లమూరు:** ఎస్సీకాలనీల్లో అభివృద్ధి పనుల ఎంపికలో ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని ఎంపీడీఓ హనుమంతరావు కోరారు. మండలంలోని పోలవరం గ్రామంలో సోమవారం ప్రధానమంత్రి గ్రామీణ ఆదర్శ యోజన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పంచాయతీలో రూ.20 లక్షల వరకు నిధులతో పనులు చేసుకోవచ్చన్నారు. అందు కోసం ప్రాధాన్యత పనులను ఎంపిక చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నంబూరి లీలమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదనరావు పంచాయతీ కార్యదర్శి మౌలాలి, గ్రామస్తులు పాల్గొన్నారు.


గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ హనుమంతరావు

# అసత్య ప్రచారాలు మానుకోవాలి

**గిద్దలూరు రూరల్:** పట్టణంలోని నంద్యాల రోడ్డు జగనన్న కాలనీని ఆనుకొని ఉన్న ప్రైవేట్ ప్లాటు యజమాని వద్ద గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిలర్లు పెద్ద మొత్తంలో డబ్బు తీసుకున్నారనే విషయంలో వాస్తవం లేదని వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ సోమవారం నగర పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కొందరు వైఎస్సార్ కాంగ్రెస్‌కు చెందిన కౌన్సిలర్లపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుని రహదారి ఇచ్చారనే విషయంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని పూర్తిగా తమ కౌన్సిల్ సభ్యులంతా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. స్థానిక పోలీసులకు ఈ అంశంపై ఫిర్యాదు చేస్తున్నామని చెప్పారు. చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరతామని తెలిపారు. కౌన్సిలర్లు, బాలిరెడ్డి, గడ్డం భాస్కర్‌రెడ్డి, లొక్కు రమేష్, కో ఆప్షన్ సభ్యులు మస్తాన్‌వలి, దమ్మాల జనార్దన్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ ఆర్డీ రామకృష్ణ

# వర్షం నీరు సజావుగా వెళ్లేలా చర్యలు


రామ్‌నగర్‌లో వర్షం నీటిని తొలగించే పనులు చేయిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

● పలు ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ వెంకటేశ్వరరావు

**ఒంగోలు సబర్బన్:** అకాల వర్షాలకు రోడ్లపై చేరిన నీరు సజావుగా వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఆ మేరకు సోమవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. రామ్‌నగర్, సంతపేటతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం నీరు సక్రమంగా వెళ్లకుండా రోడ్లపై నిలబడి ఉండటంతో శానిటరీ, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందిని పురమాయించారు. కొన్ని చోట్ల జేసీబీల సాయంతో వర్షం నీరు మురుగు కాలువల్లోకి తరలించే పనులు చేపట్టారు. కర్నూలు రోడ్డు, కొప్పోలు రోడ్డు, ట్రంకు రోడ్డుతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. అదేవిధంగా ముక్తినూతలపాడు సచివాలయం పరిధిలో పర్యటించి పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను, కుళాయి పన్ను, క్లాప్ యూజర్ ఫీజులు వసూలు చేశారు. కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం నుంచి రావాల్సిన ఆస్తి పన్ను రూ.11,62,381 వసూలు చేశారు. కిమ్స్ యాజమాన్యం స్వయంగా కమిషనర్‌కు చెక్కు అందజేశారు.


పొదిలి నుంచి మార్కాపురం వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న వాహనాలు

# కదం తొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు




గొట్లగట్టు, గనివానిపాడు గ్రామాల నుంచి తరలి వెళ్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు


పొదిలి మండలం నుంచి బస్సు యాత్రకు తరలి వెళ్తున్న పార్టీ నాయకులు

**కొనకనమిట్ల/పొదిలి:** మార్కాపురం పట్టణంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన సామాజిక సాధికార యాత్రకు కొనకనమిట్ల మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు భారీగా తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షణలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కి దాసరి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఆయా సామాజిక వర్గాల నేతలు, కార్యకర్తలు 60 బస్సుల్లో మార్కాపురం వెళ్లి మద్దతు తెలియజేశారు.

**పొదిలి రూరల్:** మార్కాపురంలో సోమవారం నిర్వహించిన సామాజిక సాధికార యాత్రకు పొదిలి మండలం నుంచి భారీ సంఖ్యలో వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. పొదిలితోపాటు గ్రామాల నుంచి దాదాపు 70 ప్రత్యేక వాహనాల్లో ర్యాలీగా బయలుదేరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే నూర్జహాన్‌బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్లు గొలమారి చెన్నారెడ్డి, పేరం సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కె.నరసింహారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు, బండి అశోక్, జూపల్లి ఏడుకొండలు, పులిగొర్ల శ్రీనివాసరావు, గూడూరి వినోద్ తదితరులు వెళ్లారు.